జనవరి 30, 2003

## మరింత సరళీకృతమైన అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల వాడకం

స్థానిక వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలు ఎవరైనా సరే అంతర్జాతీయ క్రెడిట్ కార్డ్ సౌకర్యాన్ని ఇండియాలో అవి జారీ చేసే సంస్థల నుండి పొందవచ్చు.

విదేశీ మారక ద్రవ్యం వాడకాన్ని మరింత సరళీకృతం చేసే ఉద్దేశంతో రిజర్వు బ్యాంకు ఇప్పటివరకూ అమలులో ఉన్న ఈ క్రింద పేర్కొన్న చెల్లింపులకు ముందస్తు అనుమతి కావాలన్న నిబంధనను ఎత్తివేసింది. సాలీన వ్యక్తిగత పర్యటనకు 10,000 అమెరికన్ డాలర్లు మించిన సందర్భాలు, అంతర్జాతీయ సమావేశాలకు, శిక్షణ ఖర్చులు, వైద్య ఖర్చులు మొదలైన అంశాలపై చేసే ఖర్చులకు, విదేశాల్లో వ్యాపార పర్యటనకు 25,000 అమెరికన్ డాలర్లు మించినపుడు బ్యాంకు నుండి 'ముందస్తు అనుమతి' నిబంధన ఇప్పటివరకూ అమలులో ఉంది. ఇకపై, ఈ సందర్భాలలో, అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల ద్వారా చేసే చెల్లింపులకు పై నిబంధన వర్తించదు. ఈ సదుపాయాన్ని క్రెడిట్ కార్డు జారీ చేసే సంస్థ పేర్కొన్న పరిమితులకు లోబడి, స్థానిక పౌరులందరూ పొందవచ్చు.

ఈ కార్డుల ద్వారా చేసే చెల్లింపులపై ఎఫ్ఇఎమ్ఎ (ఫెమా) చట్టం కింద ఎటువంటి పరిమితిని విధించడం లేదని బ్యాంకు

స్పష్టం చేసింది. ఎపి (డిఐఆర్ సిరీస్) సర్క్యులర్ 53, జూన్ 27, 2002 ననుసరించి, పర్యటన ఖర్చులకు అదనంగా ఇంటర్నెట్ ద్వారా పుస్తకాల దిగుమతి డౌన్‌లోడ్ చేయదగిన సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల కొనుగోలు, ఎగ్జిమ్ విధానం అనుమతించిన మరే ఇతర వస్తువుల కొనుగోళ్ళు వంటి వ్యవహాలకు అంతర్జాతీయ క్రెడిట్ కార్డులను ఉపయోగించవచ్చు. ఇంటర్నెట్‌పై క్రెడిట్ కార్డుల ద్వారా చేసే చెల్లింపులపై ఎటువంటి పరిమితి లేదు.

కాని, లాటరీ టిక్కెట్ల కొనుగోలు, నిషేధిత వస్తువులు, మ్యాగజైన్లు, స్వీప్‌స్టేక్స్‌లో పాల్గొనడం, కాల్ బ్యాక్ సేవల నిమిత్తం చేసే చెల్లింపుల వంటి లావాదేవీలకు ఇంటర్నెట్‌పై, క్రెడిట్ కార్డులను ఉపయోగించి చెల్లింపులు చేయడాన్ని అనుమతించరని బ్యాంకుకు స్పష్టం చేస్తోంది. ఎందుకంటే, ఇటువంటి వ్యవహారాలకు విదేశీ మారక ద్రవ్య వాడకం నిషేధించబడింది కనుక.

అల్పనా కిల్లావాలా
జనరల్ మేనేజరు.

పత్రికా ప్రకటన : 2002-2003/800